**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**మచిలీపట్నం,**
**తేదీ : 27 జనవరి, 2019.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : విశాఖ జిల్లా సింహాచలం పంచగ్రామాల భూ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ..**

**ఆర్యా !**

విశాఖ నగరంలో సింహాచలాన్ని ఆనుకొని వున్న పంచ గ్రామాల భూ సమస్యను 100 రోజుల్లో పరిష్కరిస్తామని 2014 జూన్ 12న విశాఖలో జరిగిన మీ ప్రభుత్వ మొట్టమొదటి కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు. నేటికి 1600 రోజులు దాటినా ఈ సమస్యను పరిష్కరించలేదు. సమస్యకు మూలమైన 1996 సంవత్సరంలో సింహాచలం దేవస్థానంకు ఇచ్చిన రైత్వారీ పట్టాలు చెల్లవని, సర్వే & సెటిల్‌మెంట్ కమీషనర్, విశాఖ ఆర్డీఒ కోర్టు, ముగ్గురు అధికారుల త్రిసభ్య కమిటీ వారి నివేదికలలో తెలిపినా ప్రభుత్వం ఏ చర్యా తీసుకోకపోవడం వల్లే ఈ సమస్య పరిష్కారం కాలేదు.

హై కోర్టు 2017లో సమగ్ర సర్వే జరపాలని సూచిస్తూ, అంతవరకు యదాతథ స్థితి (స్టేటస్ కో) కొనసాగించాలని తీర్పు ఇచ్చినా ప్రభుత్వం దానిని అమలుచేయడంలేదు. దేవస్థానం, ఇళ్ళ యజమాన్యాలకు హై కోర్టు ఆర్డర్ సమానంగా వర్తిస్తాయి. కాని సింహాచలం దేవస్థానం అమ్మకాలు, నిర్మాణాలు జరుపుతున్నది. ఇళ్ళ యజమానులకు మాత్రం క్రయ విక్రయాలకు, నిర్మాణాలకు అనుమతించడంలేదు. ఇది హైకోర్టు ఆర్డర్ ఉల్లంఘనే. దీనిని అమలు చేస్తే ప్రజలకు తాత్కాలికంగా కొంతమేరకైనా ఉపసమనం కలుగుతుంది.

ప్రభుత్వ ఆదేశానుసారం సమస్య పరిష్కార మార్గంపై విశాఖ జిల్లా కలెక్టర్ గారు 2018 అక్టోబర్‌లో ప్రభుత్వానికి నివేదిక పంపారు. ఎస్టేట్ ఎబాలియేషన్ చట్టం 1948లో చిన్న సవరణ ద్వారా ఈ సమస్యను పరిష్కరించ వచ్చని సూచించారు. ఈ సమస్య పరిష్కారానికి తమ ప్రభుత్వ అధికారులు చేసిన సూచనలను కూడా తమరు పరిగణనలోకి తీసుకోలేదు. త్వరలో ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఇప్పటికైనా సమస్యను పరిష్కారం చేయకపోతే మీ ప్రభుత్వ విశ్వాసనీయతే ప్రశ్నార్ధకమౌతుంది. 1996 పట్టాలను రద్దు చేయడం, రైతులను, ఇళ్ళ యజమానులను హక్కుదారులుగా గుర్తించి క్రయ, విక్రయాలకు అనుమతించడం, 275 సర్వే నెంబర్‌లో పట్టాలు ఇవ్వడం ద్వారా సమస్యను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి